
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
7
గురువారం 31 అక్టోబరు 2024





జంగా కృష్ణమూర్తి

టీటీడీ బోర్డులో జంగా, తమ్మిశెట్టిలకు చోటు

పల్నాడు జిల్లా నుంచి మళ్లీ జంగాకు అవకాశం

గుంటూరు జిల్లా నుంచి చేనేతవర్గ మహిళకు పదవి



తమ్మిశెట్టి జానకీదేవి

వెంకన్న సేవకు ఇద్దరు

పిడుగురాళ్ల, మంగళగిరి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఇల వైకుంఠంగా ప్రసిద్ధి చెంది.. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఉన్న తిరుమల వేంకటేశ్వరుడి సేవకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఇద్దరికి చోటు దక్కింది. కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి టీటీడీ బోర్డులో చోటు కోసం పలువురు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం టీటీడీ పాలకవర్గ మండలిని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో పల్నాడు జిల్లా నుంచి మళ్లీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి, గుంటూరు జిల్లా నుంచి తమ్మిశెట్టి జానకీదేవికి అవకాశం లభించింది. దాచేపల్లి మండలం గామాలపాడుకు చెందిన జంగా కృష్ణమూర్తి 2004, 2006లో రెండు దఫాలుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఉన్నారు. 2024 ఎన్నికలకు ముందు జంగా కృష్ణమూర్తి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా సీఎం చంద్రబాబు టీటీడీ బోర్డు మెంబర్‌గా నియమించారు.

మంగళగిరి నుంచి మళ్లీ మహిళకే..

టీటీడీ ధర్మకర్తల మండలిలో మంగళగిరికి చెందిన తమ్మిశెట్టి జానకీదేవికి చోటు లభించింది. టీటీడీ ధర్మకర్తల మండలిలో మంగళగిరి నుంచి ప్రాతినిథ్యం వహించిన వారిలో జానకీదేవి రెండోవారు. గతంలో కాండ్రు కమల తొలిసారిగా టీటీడీ బోర్డులో స్థానం పొందగా ప్రస్తుతం మళ్లీ మహిళనే పదవి వరించింది. మంగళగిరి నుంచి టీటీడీలో ప్రాతినిథ్యం వహించిన ఇద్దరు కూడా చేనేత వర్గానికి చెందినవారు కావడం విశేషం. మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన నారా లోకేశ్ తన విజయానికి తోడ్పడిన వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వకర్తగా ఉన్న నందం అబద్దయ్యకు ఇటీవలే పద్మశాలియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టగా మళ్లీ అదే చేనేత వర్గానికి చెందిన జానకీదేవికి ప్రతిష్ఠాత్మకమైన టీటీడీ ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించారు. ఊహించని రీతిలో టీటీడీ బోర్డులో చోటు దక్కడంతో జానకీదేవి ఆనందం వ్యక్తం చేశారు. జానకీదేవి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.



గుంటూరులో కొనుగోళ్ల సందడి

వెలుగుల సందడి



నేడు దీపావళి పర్వదినం

కొనకుండానే పేలుతున్న టపాకాయలు

పలు ప్రాంతాల్లో వర్షం.. కొనుగోళ్లపై ప్రభావం

వెలుగుల పండుగ వచ్చేసింది. కులమతాలకు అతీతంగా, చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ సంతోషంగా చేసుకునే పండుగకు అంతా సిద్ధమయ్యారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తిపై దైవశక్తి గెలుపునకు చిహ్నంగా, చీకటిని పారద్రోలి వెలుగులు తెచ్చే పండుగగా తెలుగునాట దీపావళికి అత్యంత ప్రాధాన్యం ఉంది. గురువారం దీపావళి కాగా బుధవారం నుంచి ఆ సందడి కనిపించింది. గురువారం పండుగ సెలవు కావడంతో విద్యా సంస్థల్లో బుధవారమే దీపావళి పర్వదిన వేడుకలు విద్యార్థుల కేరింతల మధ్య జరిగాయి. దీపాలతో అలంకరణలు, టపాకాయల కాల్చి విద్యార్థులు సందడి చేశారు.

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రాలైన గుంటూరు, బాపట్ల, నరసరావుపేటలతో పాటు మున్సిపల్, మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లోనూ టపాకాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా ఈ ఏడాది టపాకాయల దుకాణాలు వెలిశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా ఆ సంతోషాన్ని సంబరంగా జరుపుకునే అవకాశం ఉందని వ్యాపారులు పెద్దఎత్తున దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. వ్యాపారుల అంచనాకు తగ్గట్లుగానే బుధవారం మధ్యాహ్నం నుంచి దుకాణాల వద్ద

(మిగతా 8లో)





గుంటూరులో బాణసంచా కొనుగోళ్ల సందడి



గుంటూరులో వర్షానికి నీట మునిగిన దుకాణాలు

పోలీసుల పవర్ చూపండి

రౌడీల వెన్నులో వణుకు పుట్టాలి

మంపు వీడి పోలీసింగ్‌పై దృష్టి పెట్టండి

ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీలకు ఐజీ దిశా నిర్దేశం



ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సంఘ విద్రోహశక్తులు, రౌడీషీటర్లు, నేరస్తుల విషయంలో పోలీసులు అంటే ఏమిటో రుచి చూపించండి. మీరేం చేస్తారో నాకు తెలియదు రౌడీల ఆట కట్టించాలి. మంపు వీడి ప్రభుత్వ ఆశయాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి.. అని రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి పోలీస్ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. మంగళవారం తెనాలిలో రౌడీషీటర్ లడ్డు సాగించిన దౌర్జన్య కాండపై బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన రెచ్చిపోతున్న రౌడీషీటర్లు కథనంపై ఐజీ స్పందించారు. ఈ మేరకు బుధవారం ఆయన పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్, ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీలతో అత్యవసర సమావేశం నిర్వహించి రౌడీల కార్యకలాపాలు, వారి అణచివేతపై దిశానిర్దేశం చేశారు. రౌడీషీటర్ల వెన్నులో వణుకు పుట్టాలని, మరోసారి నేరం చేయాలనే ఆలోచనే వారిలో రాకూడదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తుల పీచమణచాలన్నారు. ప్రజలకు మేలు చేసే విషయంలో చిన్న, చిన్న పొరపాట్లు జరిగినా భయపడాల్సిన పనిలేదని తాను అండగా నిలుస్తానని చెప్పారు. కరుడుగట్టిన రౌడీషీటర్ల జాబితాను సిద్ధం చేసుకుని ఉక్కుపాదం మోపాలన్నారు. కొంతమంది పోలీసులు నేటికీ వైసీపీ నేతల కనుసన్నల్లోనే విధులు నిర్వహిస్తున్నారని, వారు పద్ధతి మార్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారో, ఎక్కడైతే రౌడీషీటర్లు రెచ్చిపోతారో సంబంధిత ఎస్‌హెచ్‌వోలపై చర్యలు తప్పవన్నారు. నేరాలు, శాంతిభద్రతలు, దొంగతనాలు, ట్రాఫిక్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొంతమంది పోలీసులు మెతకవైఖరి అవలంబిస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోవాలన్నారు. రౌడీషీటర్లు, దొంగలతో సంబంధాలు కొనసాగించే పోలీసులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నూతన ఒరవడి సృష్టించాలి

గతానికి భిన్నంగా పోలీసు వ్యవస్థ నూతన ఒరవడి సృష్టించాలని ఐజీ తెలిపారు. స్టేషన్‌కు వచ్చే బాధితు లకు సత్వర న్యాయం చేయాలని, మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఎస్పీలు జయరాం ప్రసాద్, అబ్దుల్ అజీజ్, టీ మురళీకృష్ణ, సీహెచ్ మురళీకృష్ణ, మల్లికార్జునరావు, సుబ్బారావు, శివాజీరాజు, సీతారామయ్య, రమేష్, సీసీఎస్ సీఐలు వెంకన్నచౌదరి, అల్తాఫ్ హుస్సేన్, ఎంవీ సుబ్బారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిన్నెల్లి అండతో రెచ్చిపోయారు

- పల్నాడు పోలీసుల తీరుపై అనేక ఆరోపణలు
- హైకోర్టు న్యాయవాది వేధింపుల వెనుక వైసీపీ ఒత్తిళ్లు
- వేధింపుల్లో కీలక సూత్రధారిగా డీఎస్పీ పల్లంరాజు
- ఆయన చెప్పినట్టు చేసిన ఎస్ఐ రబ్బానీ, కానిస్టేబుల్ వెంకటరావు
- పల్లంరాజుపై ఆది నుంచి ఆరోపణలు
- విజయవాడ, కాకినాడలో అనేక అక్రమాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విజయవాడలో హైకోర్టు న్యాయవాది హరిబాబును పల్నాడు పోలీసులు వేధించడం వెనుక అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హస్తం ఉందని తెలుస్తోంది. ఆయన అండదండలు చూసుకుని అప్పటి గురజాల డీఎస్పీ ఎ.పల్లంరాజు, పిడుగురాళ్ల ఎస్ఐ రబ్బానీ, కానిస్టేబుల్ వెంకటరావు వీరంగం వేశారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. హరిబాబుపై జరిగిన వేధింపులకు సంబంధించి పిడుగురాళ్ల పీఎస్‌లో నమోదైన కేసు విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు పిన్నెల్లి అనుచరుడు కర్నాటి వీరభద్రరావు వైపు వకల్తా తీసుకున్నారు. హరిబాబు నుంచి వీరభద్రరావు తీసుకున్న అప్పును తిరిగి ఇప్పించకపోగా అతడి ఆస్తులను బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారు. దీంతోపాటు హరిబాబు వద్ద నుంచి రూ.కోటి వరకు లాగేశారు. ఈ విషయాలన్నీ ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. వాటితోపాటు డీఎస్పీ పల్లంరాజు పోలీసు ఉద్యోగంలో అడుగుపెట్టినప్పటి నుంచి చేసిన అక్రమాల చిట్టా తాజాగా బయటకు వస్తోంది.

విజయవాడలో పల్లంరాజు మార్కు

పల్లంరాజు 1991లో ఎస్ఐగా పోలీస్ శాఖలో అడుగుపెట్టారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత నుంచి ఆయన సర్వీసు మొత్తం విజయవాడలో సాగింది. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురానికి చెందిన పల్లంరాజు 20 ఏళ్లకుపైగా విజయవాడలో పని చేశారు. ఎస్ఐగా కమిషనరేట్‌లో పోస్టింగ్ తీసుకుని ఇక్కడే ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఇన్‌స్పెక్టర్‌గా పటమట, టాస్క్‌ఫోర్స్ వంటి కీలక పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. నాడు విజయవాడలో జరిగిన భూవివాదాల కేసుల్లో సెటిల్‌మెంట్లు చేసి లక్షలాది రూపాయలను వసూలు చేశాడన్న ఆరోపణలు ఉన్నాయి. నీతి నిజాయితీగా పనిచేసి ఒక మార్కును వేయించుకున్న అధికారులకంటే కమిషనరేట్‌లో పల్లంరాజు మార్క్ ఎక్కువగా కనిపిస్తోంది. పోలీస్ శాఖలో ఎవరిని కదిపినా పల్లంరాజు గురించి పెద్ద చిట్టా విప్పుతున్నారు. ఈయన ఇక్కడ పనిచేసినప్పుడే భారీగా ఆస్తులను కూడబెట్టుకున్నట్టు సమాచారం. విజయవాడలో ఉన్న ప్రముఖ రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలతో పాటు అక్రమాలకు పాల్పడే మాఫియాలతో ఈయనకు ఇప్పటికీ సంబంధాలు ఉన్నాయని చెప్పుకుంటున్నారు. పోలీస్‌శాఖలో పల్లంరాజును అతడి స్నేహితులు బిగ్‌షాట్ అని ముద్దుగా పిలుచుకుంటారని.. దీన్ని బట్టి ఆయన ఏ స్థాయిలో ఉన్నారో ఇట్టే తెలుస్తోంది.

కాకినాడలోనూ అనేక దందాలు

డీఎస్పీగా పదోన్నతి పొందిన ఈయనకు కాకినాడలో పోస్టింగ్ ఇచ్చారు. 2014 నుంచి 2019 వరకు అక్కడ అనేక అక్రమాల భాగోతాలు నడిపినట్టు సమాచారం. అక్కడ సీసీఎస్ డీఎస్పీగా పని చేశారు. విశాల్ గున్నీ ఎస్పీగా ఉన్నప్పుడు క్రికెట్ బెట్టింగ్ కేసులను పల్లంరాజుకు అప్పగించారు. ఆ సమయంలో అక్కడే అదనపు ఎస్పీగా పనిచేసిన రవిశంకర్‌రెడ్డికి విధేయుడిగా మారారు. విశాల్ గున్నీ అప్పగించిన బాధ్యతలతో పల్లంరాజు తనకు తాను ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఏదైనా ఒక కేసును దర్యాప్తు చేస్తున్న అధికారికి సహాయకులుగా ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు ఉంటారు. పల్లంరాజు అనధికారికంగా ఎస్పీ స్పెషల్ పార్టీ పేరుతో ఒక టీంను ఏర్పాటు చేసుకున్నట్టు సమాచారం. ఒక క్రికెట్ బుకీని అరెస్టు చేసి వారానికి పైగా రహస్య ప్రదేశంలో ఉంచారని, ఆ బుకీ ద్వారా ఇతర బుకీలకు ఫోన్లు చేయించి కోట్లాది రూపాయలను వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ డబ్బులతోనే విజయవాడకు చెంతనే ఉన్న తాడేపల్లిలో ఖరీదైన స్థలాన్ని కొనుగోలు చేసి మొక్కల ప్రేమికుడిగా మారినట్టు తెలిసింది. ఈ స్థలంలో ఈయన ఒక నర్సరీని నడుపుతున్నట్టు సమాచారం. ఈ స్థలాన్ని ఈయన కొనుగోలు చేయలేదని, ల్యాండ్ సెటిల్‌మెంట్‌లో కానుకగా తీసుకున్నారన్న ప్రచారం కూడా నడుస్తోంది. 2019 తర్వాత కూడా కాకినాడలో పనిచేయాలని పల్లంరాజు భావించారని, అయితే అప్పటి కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఈయన్ను పనికట్టుకుని మరీ బదిలీ చేయించినట్టు తెలిసింది. చంద్రశేఖర్‌రెడ్డికి అనుచరులుగా ఉన్న బుకీలను వేధించి కోట్లాది రూపాయలు వసూలు చేయడమే దీనికి కారణమని సమాచారం.

పిన్నెల్లి అనుచరుడిగా అవతారం

రవిశంకర్‌రెడ్డి పల్నాడు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనే స్వయంగా పల్లంరాజును గురజాల డీఎస్పీగా రప్పించుకున్నారని సమాచారం. ఇక్కడికి వచ్చిన తర్వాత పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అనుచరుడిగా పనిచేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే హైకోర్టు న్యాయవాది హరిబాబుపై సర్వీసు రివాల్వర్ గురిపెట్టి మరీ ఆయన ఆస్తులు కర్నాటి వీరభద్రరావు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించినట్టు బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఎస్ఐ రబ్బానీ, కానిస్టేబుల్ వెంకటరావు పలుదఫాలుగా హరిబాబు నుంచి రూ.కోటి వరకు వసూలు చేశారని, ఈ డబ్బులను ఈ ముగ్గురు కలిసి పంచుకున్నారని ప్రచారం నడుస్తోంది. కేసు దర్యాప్తు ముందుకు సాగే కొద్దీ ఈ డబ్బుల లెక్కలు తేలడం ఖాయమని అధికారులు చెబుతున్నారు.

ఏపీ బీసీ సంక్షేమ సంఘం రూ.10 లక్షల విరాళం



సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న కేసన శంకరరావు

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎమ్‌ఆర్‌ఎఫ్)కి రూ.10 లక్షలు అందజేశారు. సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితను కలిసి 12 అంశాలతో కూడిన విజ్ఞాపన పత్రాలను అందజేసినట్లు కేసన తెలిపారు. ఎన్నికల హామీ మేరకు చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీల రిజర్వేషన్‌లను పునరుద్ధరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల లానే బీసీ ఆత్మరక్షణ కోసం చట్టం చేసి వెంటనే అమలు చేయాలని కోరారు. బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం వాటా ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో రెండు ఎకరాల స్థలం కేటాయించి, రూ.100 కోట్ల బడ్జెట్‌తో బీసీ భవనాల నిర్మాణం మొత్తం 26 జిల్లాల్లో చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పలువురు నాయకులున్నారు.

వెలుగుల సందడి

(7వ పేజీ తరువాయి)

కొనుగోళ్ల సందడి నెలకొంది. ఇక పూలు, ఇతర పూజా సామగ్రి కొనుగోలుదారులతో మార్కెట్లు కిటకిటలాడాయి. పలువురు ఇళ్లను దీపాలతో అలంకరించుకున్నారు. వ్యాపార కేంద్రాలు, ప్రైవేటు కార్యాలయాలు, పలు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లు రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో నిండిపోయాయి.

- భారీగా పెరిగిన ధరలు

ఈ సారి దీపావళిపై ధరల ప్రభావం అధికంగా ఉంది. గడిచిన రెండేళ్లలో 60 శాతం పెరగగా ఈ ఏడాది మరో 20 శాతానికి పైగా పెరిగాయి. పెరిగిన ధరలతో టపాసులు కాల్చకుండానే పేలిపోతున్నాయి. కిందటేడాది రూ.60 నుంచి 90కి పెరిగిన సాదా కాకరపువ్వొత్తుల ధర ఇప్పుడు ఇంకో ముప్పై రూపాయలు పెరిగింది. భూచక్రాల బాక్సు రూ.260 నుంచి 300కు పెరిగింది. ఒక కిలో రూ.100 ఉండే మతాబాలు ఈ ఏడాది పావు కిలో రూ.100 అయ్యాయి. భారీగా పెరిగిన ధరలతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. చీరాల సహా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏటా మూడు వందలకు పైగా లైసెన్సుడ్ షాపులు ఉంటాయి. వీటిలో కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం రావడంతో దీపావళి ప్రాధాన్యం పెరిగింది. ఆ కారణంగా అనేక మంది కొత్తవారు షాపులు తెరవడానికి పూనుకున్నారు. భారీగా ఉన్న లైసెన్సు ఫీజులను సైతం లెక్క చేయకుండా షాపులు పెట్టారు. రెండు మూడు రోజులుగా వాతావరణం సానుకూలంగానే ఉన్నా బుధవారం మధ్యాహ్నం నుంచి ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లబడింది. బుధవారం సాయంత్రం నుంచి వ్యాపారం జోరుగా సాగుతుందని వ్యాపారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సరిగ్గా అదే సమయంలో ఒక్కసారిగా వర్షం విరుచుకుపడింది. దీంతో అప్పటి వరకు సాగిన వ్యాపారాలు ఒక్కసారిగా ఆగిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా టెంట్లతో ఏర్పాటు చేసుకున్న దుకాణాలు టపాసులకు ఎలాంటి రక్షణ ఇవ్వలేకపోయాయి. దీంతో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి తెచ్చుకున్న టపాసులు వర్షానికి తడిచిపోవడంతో వ్యాపారులు అల్లాడిపోయారు. వర్షంతో బాణాసంచా వ్యాపారుల గుండెల్లో గుబులు రేకెత్తించింది.

హ్యాండ్‌బాల్ బాలబాలికల రాష్ట్ర జట్ల ఎంపిక



హ్యాండ్‌బాల్ బాల బాలికల రాష్ట్ర జట్టు క్రీడాకారులు

తెనాలి అర్బన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): హ్యాండ్‌బాల్ అండర్-14 జాతీయ స్థాయి బాల బాలికల జట్లను హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రకటించింది. తెనాలి డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో మెరుగైన ప్రతిభను కనబరిచిన క్రీడాకారులతో రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు. బాలుర జట్టు గుంటూరు జిల్లా నుంచి వల్లెపు హరీష్, ఎలగల అనిల్, పచ్చా కార్తీక్, మాలిశెట్టి విజిష్, చిత్తూరు జిల్లా నుంచి బుక్కి గోవర్ధన నాయక్, బుస్సా సాయినాథ, ప్రకాశం జిల్లా నుంచి యర్రగుంటల దయాసాగర్, మొలకల చిరుత, కృష్ణా జిల్లా నుంచి కడియం సంతోష్, రవిన యేసు, బొమ్మల యశ్వంత్, విజయనగరం జిల్లా నుంచి గురుగువెల్లి సోమశేఖర్, శ్రీకాకుళం నుంచి అరిక చరణ్, నెల్లూరు నుంచి మామిడి గిరీష్, వెస్ట్ గోదావరి నుంచి కుందరపు నాగేంద్ర, కడప నుంచి కాశీనగిరి హేమసుందర్ ఎంపికయ్యారు. బాలికల విభాగంలో గుంటూరు జిల్లా నుంచి రమావత్ సింధూర, సంకూరి హదస్సా, విస్సా జువిత, తిరుమలశెట్టి నాగశ్రావ్య, గుండెగ బాలభవ్య, కృష్ణా జిల్లా నుంచి పఠాన్ సఫియా, బావిరెడ్డి జాహ్నవి, ప్రకాశం జిల్లా నుంచి గడ్డం చందు, వాడపల్లి వర్షిత, చిత్తూరు నుంచి మామిళ్ల నిహారిక, మోక్షిత, కర్నూరు నుంచి షహనాజ్, విజయనగరం నుంచి హారిక, కడప జిల్లా నుంచి కావ్య, శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రసన్నకుమారి, అనంతపురం జిల్లా నుంచి కొత్తపల్లి శైలజ ఎంపికయ్యారు. ఛత్తీస్‌ఘడ్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఈ క్రీడాకారులు రాష్ట్ర జట్టులో పాల్గొంటారు.

గోడను ఢీకొన్న పోలీస్ వాహనం : వృద్ధురాలు మృతి

పెదకాకాని, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పోలీస్ వాహనం ప్రహరీ గోడను ఢీకొట్టగా, ఆ గోడ కూలి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం పెదకాకాని శివాలయంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడకు చెందిన అనసూయమ్మ (72) అనే వృద్ధురాలు కొన్నేళ్లుగా పెదకాకానిలోనే ఉంటుంది. కూలి పనులు చేసుకుని ఒంటరిగా జీవిస్తుంది. ఇటీవల ఆమె పనులు చేసుకోలేక పెదకాకాని శివాలయంలో ఉంటుంది. పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు పెదకాకాని పోలీస్ స్టేషన్ నుంచి అధికారులు, సిబ్బంది జీపులో ఇక్కడకు వచ్చారు. వారిని దించి వాహనం రివర్స్ చేస్తున్న క్రమంలో అదుపుతప్పి కేశఖండన శాల దగ్గర గల ప్రహరీ గోడను ఢీకొట్టింది. దీంతో గోడ కూలి పక్కనే ఉన్న అనసూయమ్మ మీద పడింది. తీవ్ర గాయాలైన ఆమెను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని పోలీసులు తెలిపారు.

4 నుంచి మూడో దశ కౌన్సెలింగ్

గుంటూరు సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ మూడో దశ నవంబరు 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరుగనుందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ జి.రామచంద్రరావు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు.

ఆలయాల్లో ఆభరణాల బాధ్యత అధికారులదే

- దేవదాయ శాఖ గుంటూరు జోన్ ఏసీ, జేవీవో డి.శ్రీనివాసరావు (వాసు)





గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దేవాలయాల్లో ఆలయాలకు సంబంధించిన ఆభరణాల బాధ్యత సంబంధిత ఆలయ అధికారులదేనని దేవదాయ ధర్మాదాయ శాఖ గుంటూరు జోన్ అసిస్టెంట్ కమిషనర్, జువెలరీ వెరిఫికేషన్ అధికారి (జేవీవో) డి.శ్రీనివాసరావు (వాసు) తెలిపారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ దాతలు ఆలయాలకు విరాళాలు, వస్తువులు, ఆభరణాలు బహూకరించిన సమయంలో అధికారులచే ధ్రువీకరించిన తగిన రసీదు పొందాలని సూచించారు.

మీ పరిధిలో ఎన్ని ఆలయాలు ఉన్నాయి?

జేవీవో: గుంటూరు జోన్ పరిధిలో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో 6(ఎ), 6(బీ), 6(సీ) క్యాడర్ కింద 600 ఆలయాలు ఉన్నాయి. అన్ని ఆలయాల్లో తనిఖీలు చేస్తూనే ఉంటాం.

ఆలయాల ఆభరణాల రికార్డు ఎప్పుడు పరిశీలిస్తారు?

జేవీవో: ఆలయాలకు సంబంధించిన ఆభరణాల రికార్డును ప్రతి 3 ఏళ్లకు ఒక పర్యాయం పరిశీలన చేస్తాం. రికార్డును ఎప్పటికప్పుడు ఆలయ అధికారులు పూర్తిగా అప్‌డేట్‌లో ఉంచుకోవాలి.

తనిఖీలకు వెళ్లినప్పుడు ఏమి పరిశీలిస్తారు?

జేవీవో: ఆలయాల్లో ఆభరణాల తనిఖీలకు వెళ్లినప్పుడు ఆలయానికి సంబంధించిన అప్రైజర్ రిజిస్టర్, ఇన్వెంటరీ రిజిస్టర్, స్వాధీన రిజిస్టర్, లాకరు, స్ట్రాంగ్ పరిశీలిస్తాం. పూర్తి భద్రతా చర్యలు పాటించాలని అధికారులకు సూచిస్తాం.

అధికారులు బదిలీ అయినప్పుడు రిజిస్టర్ల సంగతేంటి?

జేవీవో: అధికారులు బదిలీ అయినప్పుడు తప్పనిసరిగా రిజిస్టర్లను పరిశీలన చేయాలి. బదిలీ అయిన అధికారి చూపించాలి, బాధ్యతలు చేపట్టే అధికారి వాటిని సరి చూసుకోవాలి.

ఆభరణాల విషయంలో అక్రమాలు జరిగితే?

జేవీవో: ఆలయాలకు సంబంధించిన బంగారం, వెండి వస్తువుల విషయంలో అక్రమాలు జరిగితే దానికి పూర్తి బాధ్యత సంబంధిత ఆలయ అధికారిదే. వీటి లోటుపాట్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలాగా సిఫారసు చేస్తాం.

దీపావళి శుభాకాంక్షలు : మంత్రి అనగాని



రేపల్లె, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు దీపావళి పండగ నుంచి ఉచితంగా అందించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. దీపావళి పండగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కట్టెల పొయ్యి కష్టాలు తప్పించి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించి నేడు ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్‌లను ఇస్తున్నది కూటమి ప్రభుత్వమేనన్నారు. ప్రభుత్వం మహిళలకు అండగా ఉండటంతోపాటు వారు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తుందన్నారు.

2లోగా ఫిల్మ్ స్టడీస్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

పెదకాకాని, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఫిలిం స్టడీస్ విభాగంలో ప్రవేశాలకు నవంబరు 2ను ఆఖరు తేదీగా నిర్ణయించినట్లు విభాగం కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.మధుబాబు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతకు ఫిలిం మేకింగ్ పట్ల పూర్తి స్థాయిలో అకడమిక్ నాలెడ్జిని అందించే ఉద్దేశంతో ఆచార్య జి.నాగార్జున యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ టీవీ అండ్ ఫిలిం స్టడీస్ విభాగం రెండేళ్ల ఎం.ఎ ఫిల్మ్ స్టడీస్ కోర్సు ప్రారంభించిందనీ, ఆసక్తి కల విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.55
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	123, 132,142
చికెన్ విత్ స్కిన్	230.00
చికెన్ స్కిన్ లెస్	240.00

36,108 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 29,664 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 36,108 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 23,835 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	8000	15500	334	9000	15000
నెంబరు. 5	9500	14000	నెంబరు. 5	9500	10000
273	9000	11500	273	12000	13000
341	9500	16000	341	9500	16700
4884	9000	13500	4884	--	--
సూపర్ 10	10500	13500	సూపర్ 10	10000	14500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	7500	18000	తేజ	10900	18300
బ్యాడిగి	8000	14500	బ్యాడిగి	9500	14000
దేవనూరు డీలక్స్	9000	13000	దేవనూరు డీలక్స్	11000	11000
తెల్లకాయలు	5000	11500	తెల్లకాయలు	5000	11000



ఉద్యోగావకాశాలు

- Wanted Women Principal for Physiotherapy College, Near Guntur. E-mail : vcp@cgcindia.org AJG-203652
- Wanted Retired Officer / Super indent to work for Reputed NGO at Guntur. Contact No: 90528 94324. AJG-203653
- గుంటూరు నందు గల ప్రముఖ NGO సంస్థ నందు పనిచేయుటకు డ్రైవర్లు కావలెను (ఆటో ట్రాన్స్ మిషన్) నందు అనుభవం కలిగి వుండవలెను. శాలరీ : 17500/-, Contact No: 90528 94324. AJG-203654
- టాటా పవర్ హోమ్ సోలార్ సిస్టమ్స్ సేల్స్ ప్రమోషన్ కొరకు P/T, F/T మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, టెక్నికల్ & బిజినెస్ అసోసియేట్స్, ఏజెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం. సంప్ర॥ 9392227337. MA-206

అమ్మకము

- German Shepherd Puppies, Double Coat Excellent Breed for Sale. Contact No: 89199 41974 AJG-203651
- గుంటూరు షాప్ ఎంప్లాయిస్ కాలనీ, మెయిన్ రోడ్డు బస్టాండ్ దగ్గరలో పడమర 22 1/2 అడుగులు, దక్షిణం : 30 అడుగులు కొలతలు కార్నర్ స్థలం 76 1/2 గజములు స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి ఫోన్ : 9441033069. AJG-203531
- గుంటూరు సిటీలోని ఇన్నర్ రింగ్ రోడ్డులో YSR బొమ్మ దగ్గర 3000 Sq.f తో అన్ని వసతులతో అపార్ట్‌మెంట్‌లో డూప్లెక్స్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9394113848. AJG-203525

PLOT FOR SALE

- గుంటూరు నుండి 17 కి.మీ.ల దూరంలో నరసరావుపేట రూట్, తారు రోడ్డు అనుకొని కార్నర్ బిట్ 725 గజాల స్థలం ప్రైమ్ లోకేషన్‌లో కలదు. గజం : 6500/-. సంప్ర॥ 90323 80696. AJG-203558

FLAT FOR SALE

- Brand New 2600 Sft 3BHK Luxury Flat (1 Flat per floor) 1st Floor for Sale with all amenities in Sai Baba Road, Kalyani Road, Guntur. Only Serious Buyers, Contact : 9059999222. RK-1819

అద్దెకు

- గుంటూరు, విద్యానగర్ 3/2 North East Corner, First Floor, Two Bed Room House మరియు బట్టల షాపు విడి విడిగా కాని లేక రెండు కలిపి కాని అద్దెకు ఇవ్వబడును. +91 90520 43456. AJG-203655
- గుంటూరు సిటీలోని ఆర్.అగ్రహారం నందు 7 గొందుల నందు డోర్ నెంబర్ : 24/4/46 లో 2వ అంతస్తులో 2BHK అద్దెకు కలదు. సంప్ర॥ 98490 66359 AJG-203534
- గేదెల ఫారం, తెనాలి దగ్గర కఠెవరం నుండి కోపల్లె వెళ్ళు రోడ్డు ప్రక్కన ఎ॥ 1.25 మెరక పొలం చుట్టు ఫెన్సింగ్, 2 పెద్ద షెడ్లు, బోరు, 24 గం॥ కరెంటుతో ఉన్నది గేదెలు, కోళ్ళు, గొర్రెలు, కుందేళ్ళు పెంపకానికి అద్దెకు కలదు. సంప్ర॥ 98667 32178. AJG-203557

కమర్షియల్

- గుంటూరు, అరండల్‌పేట 4/4 శివాలయం సెంటర్ 500 SFt కలిగిన షాపు ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9059999222. RK-1820

పోయినవి

- సుంకర అనసూర్య uraf సుంకర అనసూర్యమ్మ W/o. బాపయ్య D.No:1-175, పల్లికోన గ్రామం, భట్టిప్రోలు మండలం, బాపట్ల జిల్లా. నా యొక్క స్థలం డాక్యుమెంట్ నెంబర్ 6440/2008 (S.R.O. తెనాలి). తెనాలి, కొత్తపేటలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర జిరాక్స్ తీసుకొని వెళుతుండగా నా యొక్క ఒరిజినల్ స్థలం డాక్యుమెంట్ దారిలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్ 8466986101 కు తెలుపగలరు. AJG-203565

SERVICES

- ఖాళీ స్థలాలపై లోన్స్/హోమ్ లోన్స్/ప్రోపర్టీ లోన్స్/బిజినెస్ లోన్స్/పర్సనల్ లోన్స్/ టేకోవర్ లోన్స్ – 20 సం. వరకు చేయబడును. సిబిల్ అవసరం లేదు. సంప్ర: 73968 33074. AJB -4479

మ్యారేజ్ బ్యూరో

- సమీరా ముస్లిం మ్యారేజ్ బ్యూరో అన్ని రకముల ముస్లిం మ్యారేజెస్ చూడబడును. సంప్ర॥ Cell : 9492154146, mail : sjohnbasha13@gmail.com AJG-191895

EDUCATION

- B.Tech/Degree/Diploma ఇప్పుడు మీరు మీ డిగ్రీని ఆమోదిత విశ్వవిద్యాలయాలలో క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ విధనంలో పూర్తి చేయవచ్చును. ఆమోదిత సంస్థ - ప్రభుత్వ ఉద్యోగాలకు వర్తించును. సం॥ప్ర॥ 8330964279. AJW-199039

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి







గుంటూరు సిటీ వార్తలు

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తిష్టవేసిన ప్రజా సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని ఎమ్మెల్యే గల్లా మాధవి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గంలోని శివారు కాలనీలలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేవని తమ సమస్యను పరిష్కరించాలని పలువురు మహిళలు విజ్ఞప్తి చేశారు. కొత్త పింఛన్లు ఇవ్వాలని, తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వ మార్గదర్శకాలు రానున్నా యని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. 'మీ తోనే - మీ వెంటే' కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో నేరుగా సమ స్యలను గుర్తిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్జీలలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్క రించగా, మరి కొన్నింటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు వింటున్న ఎమ్మెల్యే మాధవి

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

● సమీక్షలో ఎమ్మెల్యే నసీర్

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 30 (ఆంధ్ర జ్యోతి): గుం టూరు తూర్పు నియోజకవర్గంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని నియోజకవర్గ శాసనసభ్యుడు నసీర్ అహ్మద్ స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియో జక వర్గంలో పారిశుధ్య పనులపై సీఎంఓహెచ్, ఎం హెచ్ఓ, ప్రజారోగ్య అధికారులతో బుధవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత నియోజకవర్గ పరిధిలో శాని టరీ డివి జన్లు, కార్మికులు, సెక్రెటరీలు, ఇన్‌స్పెక్టర్లు, చెత్త తరలింపు వాహనాలు తదితర వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. తూర్పు నియోజకవర్గంలో పారిశుధ్య పనుల్లో, కార్మికులతో పాటు పర్యవేక్షణ అధికారుల పని తీరులో కూడా మార్పు రావాలని అన్నారు. రోడ్లపై ఆవులను వదల కుండా ముందుగా యజమానులకు నోటీసులు ఇవ్వా లని, అప్పటికీ యజమానులు స్పందించకపోతే ఆవు లను జీఎంసీ గోశాలకు తరలించాలని చెప్పారు. సమావేశంలో సీఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, బయాలజిస్ట్ మధుసూదన్, ఏఎంహెచ్ఓ రాంబాబు, ఎస్ఎస్ అయుబ్ ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే నసీర్



సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

గుంటూరు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): బడుగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ. 5.69 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

స్థానిక 9వ డివిజన్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నసీర్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

9న మేడ్ రాష్ట్ర మహాసభలు

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏసీ కళాశాలలోని జేడీ శీలం హాల్‌లో నవంబరు 9న జరిగే మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ (మేడ్) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపు నిచ్చారు. మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ ఆధ్వర్యంలో స్థానిక వసంతరాయపురంలోని ఎమ్మెల్యే కార్యా లయంలో బుధవారం రాష్ట్ర మహాసభ పోస్టర్లను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కా రానికి మేడ్ చేస్తోన్న కృషి స్ఫూర్తిదాయ కమన్నారు. అసో సియేషన్ అధ్యక్షుడు దేవపాల్ మాట్లాడుతూ దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు అనేక కార్యక్రమాల నిర్వహణకు మేడ్ కృషి చేస్తుం దన్నారు. రాష్ట్ర 7వ మహాసభకు దళిత ఉద్యోగులు తరలి రావాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఛైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మేడ్ రాష్ట్ర మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో పీ రమేష్, పున్నారావు, డేగల రత్న రాజు, షాలేం రాజు తది తరులు ఉన్నారు.


మేడ్ మహాసభ పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు తదితరులు



సౌత్ జోన్ నేషనల్ రోప్ స్కిప్పింగ్ పోటీలలో విజేతగా ఆంధ్రప్రదేశ్

గుంటూరు(తూర్పు), అక్టోబరు 30 (ఆంధ్ర జ్యోతి): సౌత్ జోన్ నేషనల్ రోప్ స్కిప్పింగ్ పోటీలలో విజేతగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఏపీ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మాజేటి గురువయ్య డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు బుధ వారంతో ముగిశాయి. రెండవ స్థానంలో తెలంగాణ నిలిచింది అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాల నుంచి ఈ పోటీలకు దాదాపు 100 మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు.

అనంతరం విజేతలకు బహుమతులను ప్రిన్సిపల్ డాక్టర్ ఎం బోస్‌బాబు, బండి సాహితీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకుడు బీఅశోక్ రెడ్డి, న్యాయవాది ఇంద్రశేఖరరెడ్డి అంద జేశారు. వెంకటేశ్వరరెడ్డి, వేణు గోపాలరావు, తిరుపతిరావు, జీ శివప్రసాదు పాల్గొన్నారు.


విజేతలతో అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులు









గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

డీఈవోను అభినందించిన ఏపీటీఎఫ్ నాయకులు

గుంటూరు(విద్య),అక్టోబరు 30(ఆంధ్యజ్యోతి): నూతన డీఈవో సీవీ రేణుకను ఏపీటీఎఫ్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యారంగ ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. డీఈఓను కలిసిన వారిలో ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కె బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్ ఉన్నారు.



టపాసులు కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించండి

● జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి



గుంటూరు సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దీపా వళి పండుగ సందర్భంగా ప్రజలు టపాసులు కాల్చే టప్పుడు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లా అగ్నిమాపక అధికారి ముక్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చిన్న పొరపాటు వల్ల పెద్ద ప్రమాదం జరుగుతుందన్న విషయాన్ని ప్రజలు జ్ఞాపకం ఉంచుకోవా లని సూచించారు. టపా కాయలను ఎట్టి పరిస్థితుల్లోనూ వంటగదిలో, మూసి వున్న గదుల్లో, అపార్టుమెంట్ లోపల, కార్, బైక్ పార్కింగ్ ప్రదేశాల్లో మందులు కాల్చకూడదని హెచ్చరించారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్దవాళ్ళు వారి పక్కన ఉండాలని, బకెట్ నీళ్లు దగ్గరలో ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రతి ఒక్కరూ 100,108, 101 నంబర్లకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

1న అండర్-19 జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ ఎంపికలు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నవంబరు 1న అండర్-19 బాల, బాలికల విభా గంలో జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ ఎంపికలు జరుగుతాయని ఫెడ రేషన్ కార్యదర్శి నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మాజేటి గురవయ్య డిగ్రీ కళాశాలలో జరిగే ఈ ఎంపికలకు హాజరయ్యే వారు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని, వివరాలకు 6304881562 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

● ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఎమ్మెల్యే గళ్లా మాధవి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా చీకటిని పార ద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజ యానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులు కురిపించాలని ఆమె ఆకాంక్షించారు.

అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

● జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు


గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కోటి దీపాల దీపావళి ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని అంతులేని ఆనందం, శ్రేయస్సు, ఆరోగ్యం, సంపదలతో వర్ధిల్లాలని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు.




కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ సతీష్‌కుమార్, ఇతర అధికారులు

కొవ్వొత్తుల ర్యాలీ

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ సతీష్‌కుమార్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కార్యాలయం నుండి నగరంపాలెం బ్యాంక్ ఎదురుగా ఉన్న పోలీస్ అమర వీరుల స్థూపం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు ఘన నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు రమణ మూర్తి, హనుమంతు పాల్గొన్నారు.







పత్తి రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలి

● గుంటూరు యార్డు కార్యదర్శి ఆంజనేయులు

గుంటూరు సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పత్తి రైతులు సీసీఐలో అమ్మకాలు జరపటానికి వీలుగా రైతు భరోసా కేంద్రాల్లో వారి పేర్లు నమోదు చేయించుకోవాలని గుంటూరు మిర్చి యార్డు కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డు వద్ద జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రం వివరాలు తెలిపే ఫ్లెక్సీలను లోపల ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పత్తి రైతులకు సమా చారం తెలిసే విధంగా జిన్నింగ్ మిల్లు బయట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ పత్తి కొనుగోలు చేసేందుకు సీసీఐ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఈ-క్రాప్ లో పేర్లు నమోదు చేయించుకోవడంతో పాటు, రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకొని అందులో ఇచ్చిన తేదీన పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకురావా లని అన్నారు. పత్తిని సీసీఐ కేంద్రానికి తీసేకు వచ్చేటప్పుడు యూరియా గోతాలు, ఇతర పాలిథిన్ గోతాల్లో తీసుకువస్తే కొనుగోలు చేయరని చెప్పారు. రైతులకు సలహాలు,సూచనలు ఇచ్చేందుకు జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలు వద్ద రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ సిబ్బందిని ఏర్పాటు చేసిందని తెలిపారు.

షాపు నెంబరు 99పై కేసు నమోదు

● డీఎస్‌వో కోమలి పద్మ

గుంటూరు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల తనిఖీలో అక్రమాలు నమోదైన షాపు నంబరు 99పై కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ నెల 26న నిర్వహించిన తనిఖీల్లో షాపు నెంబరు 99లో 132.35 క్వింటాళ్ల నిల్వకుగానూ, 60 క్వింటాళ్ల నిల్వ మాత్రమే వుందని, 72.35 క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి ఈ నెల 29న జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు తెలిపారు. ఆంధ్రజ్యోతి దినప్రతికలో బుధవారం ప్రచురితమైన కథనం నేపథ్యంలో అధికారులు పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించి వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. షాపు నెంబరు 119లో 132 క్వింటాళ్లకు గానూ 107.5 క్వింటాళ్లు మాత్రమే బియ్యం నిల్వలు ఉన్నాయి. 25.16 క్వింటాళ్ల వ్యత్యాసం ఉందని, షాపు నెంబరు 55లో 58 కిలోల పంచదార, 106 కిలోల కందిపప్పు వ్యత్యాసం వున్నట్లు గుర్తిం చామని వారిపై 6ఏ కేసులు నమోదు చేశామని తెలిపారు.

మాఫియాతో ఇబ్బందులు: డీలర్ లక్ష్మీకుమారి

గుంటూరు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): తాము రేషన్ డీలర్లము మాత్రమేనని తమకు మాఫియాతో తమకు ఎలాంటి సంబంధం లేదని 9, 115 నెంబరు రేషన్ షాపుల డీలర్ లక్ష్మీకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 30 ఏళ్లుగా తాము డీలర్‌షిప్ నిర్వహిస్తున్నామని, మాఫియా గొడవలతో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మాఫియా గొడవల్లోకి డీలర్లను లాగి ఇబ్బందికి గురి చేస్తున్నారని, మాఫియా ముఠాల కుమ్ములాటల్లోకి డీలర్లను బలిపశువులను చేయవద్దని కోరారు.

సస్పెన్షన్ ఉత్తర్వులు అందుకున్న కానిస్టేబుల్ రాజు

గుంటూరు,అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : రౌడీ షీటర్‌పై ఉన్న కేసులు, ఆయనపై ఉన్న రౌడీ షీట్ ను తీయించేందుకు ఉద్దేశపూర్వకంగా వేరొకరి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కోర్టుకు సమర్పించిన ఘటనలో కానిస్టేబుల్ రాజును సస్పెండ్ చేస్తూ పట్టాభిపురం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను బుధవారం కానిస్టేబుల్ రాజు అందుకున్నారు. వివరాల్లోకి వెళితే... పట్టాభిపురం కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజు గతంలో తన స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ గా ఉన్న పాదర్తి రమేష్ పై అనేక కేసులు కోర్టులో విచారణలో ఉన్నాయి. అయితే కరోనా సమయంలో వైసీపీ నేత, కార్పొరేటర్ పాదర్తి రమేష్ గాంధీ మృతి చెందారు. అయితే ఆయన పేరుతో ఉన్న మరణ ధ్రువీకరణ పత్రాన్ని రౌడీషీటర్ పాదర్తి రమేష్ చనిపోయినట్లుగా కోర్టును తప్పుదారి పట్టించేలా కానిస్టేబుల్ రాజు సర్టిఫికెట్‌ను కోర్టులో అందించారు. అంతే గాక ఆ సర్టిఫికెట్‌ను ధృవీకరిస్తూ అప్పటి ఎస్సై విజయ్ కుమార్ సంతకం చేసినట్లుగా ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసి కోర్టుకు సమర్పించారు. దీంతో పాదర్తి రమేష్ చనిపోయినట్లుగా ధ్రువీకరించి ఆయనపై ఉన్న కేసులను కోర్టు ఎత్తేసింది. అయితే, అతను చనిపోలేదని, ఆ సర్టిఫికెట్ వైసీపీ నేత పాదర్తి రమేష్ గాంధీద అని తెలియడంతో ఈ విషయంపై పోలీసు అధికారులు విచారణ జరిపించారు. కోర్టు కాని స్టేబుల్ రాజు ఉద్దేశపూర్వకంగా రౌడీ షీటర్ పాదర్తి రమే ష్‌తో చేతులు కలిపి తప్పుడు పత్రం ఇచ్చినట్లు నిర్ధా రిం చారు. రాజును విచారిస్తే గాని ఇతని వెనుక ఎవరి ప్రమేయం ఉందా అనేది నిర్ధారణ కాదని అధికారులు అంటున్నారు. తాను కోర్టుకు సమర్పించిన మరణ ధ్రువీకరణ పత్రంపై ఎస్సై సంతకం చేశారని సదరు కానిస్టేబుల్ చెప్పారు. కాగా, గురువారం కానిస్టేబుల్ రాజును పోలీస్ అధికారులు విచారించనున్నారు.







చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

రూ. 7 లక్షల ఖరీదైన సొత్తు స్వాధీనం

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : చోరీ కేసులో ఇరువురు దొంగలను కొత్తపేట పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగతనం కేసులలో నిందితులైన వెంగళరావు నగర్ 2/6 కు చెందిన యద్దనపూడి దేనాభాస్కర్ అలియాస్ దేన, శ్రీనగర్ 6వ లైనుకు చెందిన వింజేపల్లి మేరిబాబు, మరో మైనర్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, కొత్త బట్టలు, బంగారపు వస్తువులు, కలర్ టీవీ స్వాధీనం చేసుకున్నారు. స్థానిక కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ విమెన్స్ కాలేజీ రోడ్ లోని రెడీ మేడ్ బట్టల దుకాణంలో జరిగిన చోరీ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి కొత్తపేట, అరండల్ పేట, నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో చేసిన దొంగతనాలకు సంబంధించిన సుమారు రూ.7 లక్షల ఖరీదైన మూడు బైక్ లు, కొత్త బట్టలు, బంగారపు వస్తువులు, కలర్ టీవీ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచగా, 14 రోజుల పాటు జ్యుడిషియల్ కస్టడీకి తరలించినట్లు సీఐ వీరయ్య చౌదరి తెలిపారు.



ఆలయ వేద పండితులకు పాదుకలు అందజేస్తున్న గుంటూరు దంపతులు

తలుపులమ్మ అమ్మవారికి వెండి పాదుకలు సమర్పణ



తుని రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలం లోవ క్షేత్రంలోని తలు పులమ్మ అమ్మవారికి గుంటూరుకు చెందిన ఆలూరి అనూరాధ-శశిధర్ దంపతులు సుమారు రూ.1.30 లక్షలు విలువ చేసే మూడు వెండి పాదుకలను తయారు చేయించారు. ప్రత్యేక పూజల అనంతరం బుధ టవారం వీటిని ఆలయ అధికారులకు అందజేశారు. అమ్మవారి పూజకు వినియోగించాలని కోరారు. దాతలను వేద పండి తులు శేషవస్త్రాలతో సత్కరించి అమ్మవారి మహాప్రసాదం అందజేశారు.



ప్రజలపై భారం మోపే విద్యుత్ సంస్కరణలొద్దు: సీపీఐ

గుంటూరు(తూర్పు), అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజలపై భారాలు మోపే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను నిలిపి వేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బుధవారం స్థానిక శంకర విలాస్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో విద్యుత్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అజయ్‌కుమార్ హెచ్చరించారు.

ఈవీఎంలపై అనుమానాలను నివృత్తి చేయాలి

ఈ వీ ఎంలపై దేశ ప్రజల్లో ఉన్న అనుమానులను నివృత్తి చేయాలని భారతీయ పార్టీల మూడవ కూటమి రాష్ట్ర అధ్యక్షుడు ఇంజనీర్ బోరుగ రత్నం అన్నారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఈవీఎంల వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు.



ఏకపక్ష నిర్ణయాలు తగదు

గుంటూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో అధికార యంత్రాంగం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవటం తగదని అవగాహన సంస్థ సభ్యులు అభిప్రాయ పడుతున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎంఎస్సైకు ఎస్పీ సత్కారం

పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై విఠలేశ్వర రావును ఎస్పీ ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ఓ కార్యక్రమం నిర్వహించారు.

విజేతలకు బహుమతి ప్రదానం

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం-2024 సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో విజయం సాధించిన వారికి గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ బహుమతులు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో పోలీస్ శాఖకు చెందిన, పోలీస్ శాఖేతర విద్యార్థినీ విద్యార్థులు 18 మందికి బహుమతులు అందించారు. 'సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర', 'నేటి సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశాలపై పోటీలు నిర్వహించారు.



గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

అభివృద్ధి పథంలో తాడికొండ

● ఎంపీడీవో కే సమతావాణి

ఫటా ఫట్



తాడికొండ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): తాడికొండ మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తాడికొండ ఎంపీడీవో కే.సమతావాణి అన్నారు. పలు అంశాలపై ఎంపీడీవోతో సోమవారం ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఫటాఫట్.

ప్ర : అభివృద్ధి పనులు ఎలా సాగుతున్నాయి?

జ : ఎంపీడీవో తాడికొండ మండల పరిధిలో రూ.66 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైయిన్ పనులు జరుగుతున్నాయి.

ప్ర : ఏయే గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి ?

జ : మండల పరిధిలోని తాడికొండ గ్రామంలో రూ.31 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైయిన్లు, బేజాత్‌పురంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, మోతడకలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కంతేరులో రూ.5 లక్షలో సీసీ డ్రైయిన్, పాములపాడులో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతాయి.

ప్ర : ఉపాధి నిధులు ఎన్ని లక్షలు మంజూరయ్యాయి?

జ : జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా తాడికొండ మండలానికి రూ.75 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

ప్ర : ఏయే గ్రామాల్లో నిధులు వినియోగిస్తున్నారు ?

జ : కంతేరు గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. పొన్నెకల్లు గ్రామంలో రూ.14 లక్షలు, దామరపల్లిలో రూ.5 లక్షలు, ఫణిదరంలో రూ. 9లక్షలు, నిడుముక్కలలో, రూ.6 లక్షలు, మోతడకలో రూ. 15 లక్షలు, లచ్చన్నగుడిపూడిలో రూ.8 లక్షలు, ముక్కామల గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణాలు చేస్తున్నారు.

ప్ర : ఎన్నిరోజుల్లో పనులు పూర్తి చేస్తారు ?

జ : రానున్న సంక్రాంతి పండుగలోపు చేపట్టిన అన్ని పనులు పూర్తి చేసి సంక్రాంతికి ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

పోలీసు అమరవీరులకు నివాళి



అమరవీరులను స్మరిస్తూ కొవొత్తులతో ర్యాలీ చేస్తున్న తుళ్లూరు పోలీసులు

తుళ్లూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): తుళ్లూరులో పోలీసు అమరవీరులకు నివాళి అర్పించారు. బుధవారం సాయంత్రం సినిమా హాలు సెంటర్ నుంచి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ-1 గంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు అమరులయ్యారన్నారు. వారిని స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీఐ-2 అంజియ్య, ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, దొండపాడు మాజీ ఎంపీటీసీ మైనేని గిరిజా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● మేడికొండూరు అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పేరేచర్ల జంక్షన్‌లో బుధవారం పోలీసులు, స్థానికులు ఏకమై క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐ నాగుర్ మీరా సాహెబ్, ఎస్‌ఐలు డేవిడ్ రాజు, ఖాజీ బాబు తదితరులతో పాటు పోలీసు సిబ్బంది, పేరేచర్ల ప్రజలు పాల్గొన్నారు. పేరేచేర్ల సెంటర్ నుంచి బ్రిడ్జి వరకు క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు.

ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతిసురేఖకు సత్కారం

తాడేపల్లి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతిసురేఖను తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని ఆమె నివాసంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో సత్కరిం చారు. అనంతరం ఆమె గె లుపొందిన అవార్డులను, మెడల్స్‌ను జ్యోతి సురేఖ తండ్రి సురేంద్రకుమార్ శాప్ చైర్మన్‌కు చూపించి, వివరాలు తెలిపారు. ఆమెను రవినాయుడు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో విలువిద్య క్రీడల నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపై జ్యోతిసురేఖతో చర్చించారు. ఆమెకు డిప్యూటి కలెక్టర్ పదవి రావడంతో అభినందించారు. రానున్న కాలంలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింప చేయాలని ఆయన కాంక్షించారు. రవి నాయుడును జ్యోతిసురేఖ కుటుంబసభ్యులు సత్కరించారు.



క్రీడాకారిణి జ్యోతిసురేఖను సత్కరిస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు

కేఆర్ కొండూరులో భూ-రీసర్వేపై 163 అర్జీలు

దుగ్గిరాల, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): భూ-సర్వేపై సమస్యలను పరిష్కరించేం దుకై రీ-సర్వే జరిగిన అన్ని గ్రామాల్లోనూ గ్రామసభలను నిర్వహిస్తున్నామని జేసీ భార్గవతేజ తెలిపారు. మండలంలో ఏడు గ్రామాల్లో భూ-రీసర్వేపై జరిగిన గ్రామసభల్లో మొత్తం 338 అర్జీలు రాగా, ఒక్క కంఠంరాజు కొండూరులోనే 163 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పలువురు రైతులు ఒక్కసెంటు, రెండు సెంట్లు తగ్గాయని వచ్చిన రైతుల వద్ద కూడా దరఖాస్తులను స్వీకరించారు. జేసీ భార్గవ్‌తేజ, సబ్‌కలెక్టర్ సంజనాసిన్హాలు నేరుగా రైతుల సమస్యలను తెలుసుకున్నారు. తహసీల్దార్ సునీత, ఆర్‌ఐ త్రివేణి, సర్పంచ్ ఉన్నం ఝాన్సీ, వీఆర్వో కిషోర్, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై వెల్లువెత్తిన అర్జీలు

పెదనందిపాడు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో భూసమస్యలపై అర్జీలు వెల్లువెత్తుతున్నాయి. మండలపరిధిలోని పుసులూరులో గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తలెత్తిన సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈ సభలో రైతులు భూసంబంధిత సమస్యలపై 68 అర్జీలు తహసీల్దార్ శంకర్ బాబుకు అందజేశారు. వీటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సాహితి. సీనియర్ అసిస్టెంట్ యోహోషువా, సర్పంచ్ పెద్ది రాధిక గోపీ, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

● మాదినేని శౌరిబాబు

పెదనందిపాడు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని మండల సర్పంచుల సంఘ మాజీ అధ్యక్షుడు మాదినేని శౌరిబాబు అన్నారు. మండలపరిధిలోని కట్రపాడులో బుధవారం టీడీపీ క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100తో సభ్యత్వం పొందిన కార్యకర్తకు ప్రమాద బీమా క్రింద రు.5లక్షలతో కుటుంబానికి భరోసానిస్తుందన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు, ప్రజలు స్వయంగా వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల నిరసన

తాడేపల్లి టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని ఏసీసీ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పరిష్కరించాలని సీఐటీయూ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ కోరారు. బుధవారం కార్మికులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అధ్యక్షత వహించారు. కార్మికులకు లేబర్ ట్రిబ్యునల్ కోర్ట్, హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినా ప్రభుత్వాలు అమలు జరిపించకపోవడంపై అసం తృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జోక్యం చేసుకుని కార్మికులకు నష్ట పరిహారం వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

రూ.16 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తాడికొండ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి చెక్కులు రూ.16,61,314 లక్షలను 14 మంది బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అందజేశారు. బుధవారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఆయా గ్రామాల్లోని టీడీపీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు అందించారు. దొండపాడుకు చెందిన పాలేటి సాంబశివరావు, మేరికపూడి గ్రామానికి చెందిన దేవరపల్లి రత్నకుమారి, నుదురుపాడుకు చెందిన పరగటి నాగభూషణం, మేడికొండూరుకు చెందిన నతల ఆశోక్, బేజాత్‌పురంనకు చెందిన వడ్లమూడి శ్రీనివాసరావుకు, కండ్రికకు చెందిన దాసర నంద శ్రీచరణ్, వేములూరిపాడుకు చెందిన ఇర్ల రామ్మోహన రావు, నుదురుపాడుకు చెందిన కొసన సాంబయ్య, కంతేరుకు చెందిన పోతన బోయిన సురేష్, తుళ్లూరు చెందిన జమ్ముల రవితేజకు, ఫిరంగిపురంనకు చెందిన మొగల్ మీనా, అద్దేపల్లి సీతా రామాంజనేయులుకు, మేరికపూడికి చెందిన ప్రత్తిపాటి లాభాను, మేడికొండూరుకు చెందిన కొరిటాల రామయ్యకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

భూ సమీకరణకు రైతుల ఏకగ్రీవ తీర్మానం

తాడికొండ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): నూతనంగా చేపడుతున్న రైల్వే లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు భూసేకరణకు వ్యతిరేకమని, భూసమీకరణకు రైతులు అనుకూలమని మోతడక గ్రామసభలో రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం మోతడక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యడ్లపల్లి పార్వతి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. గ్రామసభలో నూతన రైల్వే లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రైతుల నుంచి భూ సేకరణ చేసి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో మోతడకలో గ్రామసభ నిర్వహించి రైతుల అభిప్రాయాలను సేకరించారు. కాగా భూసేకరణకు వ్యతిరేకంగా ఉన్నామని, భూసమీకరణకు రైతులు సిద్ధంగా ఉన్నారని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మోతడకలోని రైతుల భూములు పెదపరిమి, కర్లపూడి గ్రామాల్లో ఎక్కువగా ఉన్నాయని దీనివల్ల రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని అన్నారు. భూ సేకరణ కాకుండా భూ సమీకరణకు పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య, ఎంపీటీసీ సభ్యులు కె.సాంబశివరావు, నాయకులు యడ్లపల్లి సాంబశివరావు, హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్లుగా పట్టభద్రులు నమోదు చేసుకోవాలి

● మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాస్

మేడికొండూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గుంటూరు-కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ పరిధిలోని పట్టభద్రులు తమ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఫిరంగిపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నార్నె శ్రీనివాసరావు కోరారు. నియోజకవర్గంలోని మేడికొండూరులో బుధవారం ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఓటరుగా గడువు లోపల దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. కేంద్రం ప్రారంభోత్సవానికి మాజీ జడ్పీ టీసీ సభ్యులు పాములపాటి శివన్నారాయణ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మల్లిపెద్ది రమేష్, సోపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాల్లో తనిఖీ

దుగ్గిరాల, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల్లో తహసీల్దార్ సునీత బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారా లేదా తనిఖీ చేశారు. మండలంలో మొత్తం ఆరు దుకాణాలకు అనుమతిచ్చామని, దుగ్గిరాలలో 2, చిలువూరు 2, రేవేంద్రపాడు 2 దుకాణాల్లో బాణసంచా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌ఐ త్రివేణి, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీని ఉల్లంఘిస్తే చర్యలు

● ఎక్సైజ్ సీఐ

మంగళగిరి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వైన్ షాపుల నిర్వహకులు ఎమ్మార్పీ ధరలను ఉల్లంఘించరాదని ఎక్సైజ్ సీఐ జి వీరాంజనేయులు అన్నారు. ఎవరైనా ఎమ్మార్పీలను మించి అధిక ధరలకు విక్రయాలను జరిపినట్టు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంటీఎంసీ పరిధిలో మొత్తం 19 వైన్‌షాపులను నోటిపై చేశామన్నారు. ఐడీ ప్రూఫ్‌లు, డాక్యుమెంట్స్ దఖలు పరిచిన వారికి రెగ్యులర్ లైసెన్స్‌లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. వైన్‌షాపుల నిర్వహకులు ఎట్టి పరిస్థితులోను ఎమ్మార్పీలను మించి అదనంగా ఒక్క రూపాయిని కూడ వసూలు చేయరాదన్నారు.

నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులను నమోదు చేయడంతోపాటు తొలిసారి రూ5 లక్షల వరకు జరిమానా విధిస్తామని, రెండోసారి తప్పుచేస్తే లైసెన్స్‌లను రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



అధికారులు లేకుండా రెవెన్యూ గ్రామసభలు

● ప్రభుత్వ ఆశయానికి తూట్లు



సర్వేయర్లతో గ్రామసభను నిర్వహిస్తున్న వీఆర్వో

ప్రత్తిపాడు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం రెవెన్యూ గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభలకు తహసీల్దార్ గాని, డిప్యూటీ తహసీల్దార్ గాని హాజరు కాలేదు. ప్రత్తిపాడు పంచాయతీ పరిధిలో మూడు సచివాయాలు ఉన్నాయి. ఈ మూడు సచివాలయాలకు సంబంధించి ముగ్గురు వీఆర్వోలు ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. సర్వేయర్లతో ఒక్క వీఆర్వో మాత్రమే ఉండి కార్యక్రమాన్ని నడిపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఇక్కడ పనిచేసిన వీఆర్వోలు బదిలీ కావడంతో కొత్తగా ఒక్క సర్వేయర్ మూడు సచివాలయ పరిధిలోని రైతులకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఇక్కడ జరుగుతున్న ఈ గ్రామసభలకు స్థానిక వీఆర్వోలతో పాటు ఆర్ఐ కూడా హాజరుకావాల్సి ఉంది. కాని అలాంటిదేమీ లేకుండా గ్రామ సభలకు రెవెన్యూ మండలాధికారులు డుమ్మా కొట్టారు. అయితే వచ్చిన రైతులకు సమాధానం చెప్పే వారు లేకపోవడంతో ఏమి చేయాలో తెలియక ఎక్కువ మంది రైతులు ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజాసమస్యల వేదికలో అర్జీలు పెట్టుకుంటామంటూ వెనుదిరిగి వెళ్లిపోయారు.

రైతుల, కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలి

● 4వ తేదీ నుంచి రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు

● ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

మంగళగిరి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతులు, కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని కోరుతూ నవంబరు నాలుగు నుంచి తమ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్టు ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ చెప్పారు. స్థానిక సీపీఐ కార్యాలయం వేములపల్లి శ్రీకృష్ణభవన్‌లో బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు 4వతేదీన గ్రామసచివాలయాల వద్ద, 11న తహసీల్దారు కార్యాలయాల వద్ద, 20న కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలను నిర్వహించేందుకు పిలుపునిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కౌలురైతులతోపాటు మిగతా రైతులందరికి పెట్టుబడిసాయంగా రూ.20వేల వంతున పంపిణీ చేస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఖరీఫ్ ముగిసి రబీ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ సాయాన్ని అందజేయకపోవడం శోచనీయమని అన్నారు. రైతుల తరపున పంటల బీమా ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

4 నుంచి బీఎస్సీ హానర్స్ మాన్యువల్ కౌన్సెలింగ్

తాడికొండ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి బీఎస్సీ(హానర్స్) అగ్రికల్చర్, బీటెక్ (ఫుడ్‌టెక్నాలజీ) కోర్సుల్లో ప్రవేశాలకు మాన్యువల్ కౌన్సెలింగ్ మూడో దశ నవంబరు 4 నుంచి 8వ తేదీ వరకు జరుగుతుందని యూనివర్సిటీ రిజిస్ట్రార్ జీ రామచంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ చూడాలని అన్నారు.

వైన్ షాపు తొలగించాలని ధర్నా

తుళ్లూరు, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహించిన టెండర్‌లో దక్కించుకొని మల్కాపురంలో ఏర్పాటు చేసిన వైన్ షాపును తొలగించాలని గ్రామస్థులు కొంత మంది బుధవారం ధర్నా నిర్వహించారు. ఇళ్ల మధ్యలో ఉండటంతో ఇబ్బందిగా మారిందంటూ ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ప్లకార్డులు ప్రదర్శించి ధర్నా నిర్వహించారు. రెండు రోజుల క్రితం మల్కాపురం అతిథి వైన్‌షాపును తొలగించాలని మంగళగిరి ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం సమర్పించినా కానీ చర్యలు తీసుకోలేదని గ్రామస్థులన్నారు. రెండోసారి కూడా వినతిపత్రం అందజేశామని అయినా స్పందన లేకపోవటంతో ధర్నాకు దిగాల్సి వచ్చిందని గ్రామస్థులు తెలిపారు. తుళ్లూరు సీఐ గంగా వెంకటేశ్వరావు వారితో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

ఎన్నారై కళాశాలలో రక్తదాన శిబిరం

మేడికొండూరు అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదానం శిబిరం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాస్ మాట్లాడుతూ అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, సరైన సమయంలో రక్తం అందక అనేకమంది జీవితాలు ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని అన్నారు. 72 యూనిట్ల రక్తాన్ని సేకరించి శ్రీ వెల్ఫేర్ బ్లడ్ బ్యాంక్ వారికి అందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో విద్యార్థులను కళాశాల సెక్రటరీ రాజేంద్రప్రసాద్ అభినందించారు.

ఉచిత ఇసుక కోసం సచివాలయంలో తెలియజేయాలి

తుళ్లూరు, అక్టోబరు 30:(ఆంధ్రజ్యోతి): ఉచితంగా ఇసుకను పొందాలంటే గ్రామ సచివాలయంలో తెలియజేయాలని తుళ్లూరు ఎమ్మార్వో జీ సుజాత బుధవారం తెలియజేశారు. ఇసుక దగ్గరలో ఉన్న స్థానికులకు మాత్రమే ఉచితంగా పొందే అవకాశం ఉంటుంది తప్ప బయట వారికి కాదన్నారు. లబ్ధిదారులు చేసే నిర్మాణ వివరాలు తెలిపి, ఎంత మొత్తం కావాల్సి ఉంటుందో తెలియజేసి అనుమతి తీసుకొని మనుషులతో లోడు చేసి ఉచితంగా తెచ్చుకొని నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. అంతేగాని బయట ఎక్కడి నుంచో వచ్చి ట్రాక్టర్లతో ఉచితంగా తీసుకెళ్లి వ్యాపారం చేసుకుంటామంటే కేసులు నమోదు చేస్తామన్నారు. అటువంటి వారికి ప్రభుత్వం నోటిఫైడ్ చేసిన రీచ్‌లున్నాయని తెలిపారు.



పెళ్లికానుక అందజేత

తాడేపల్లి, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో షేక్ వలి, షేక్ మున్నీల కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులు రుక్సానా - షేక్ బాషాల వివాహ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ పంపిన పెళ్లి కానుకను బుధవారం టీడీపీ నేతలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఈపూరి కోటయ్య, నేతలు షేక్ ఇమాంసా, జానీ, అన్వర్‌బాషా, రూతు, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో బాణసంచా వ్యాపారులకు ఇబ్బందులు

తాడేపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉండవల్లి దేవునిమాన్యంలో దీపావళి సందర్భంగా పలు టపాసుల విక్రయశాలలు ఏర్పాటు చేశారు. అయితే బుధవారం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడడంతో టపాసుల విక్రయశాలల గ్రౌండ్ నీటితో నిండిపోయింది. ఒకటి రెండు రోజుల వ్యాపారం కోసం వడ్డీలు, కాల్‌మనీతో టపాసులు తెచ్చుకొని విక్రయిస్తున్న వ్యాపారులను ఈ వర్షం ఇబ్బంది కలిగించింది. వేరే ప్రదేశానికి మార్చుకునేందుకు అధికారులు అనుమతించాలని వ్యాపారులు కోరుతున్నారు.




బహిరంగ ప్రకటన

మా క్లయింటు రోళ్ళ వెంకటరమణారెడ్డి గారి కుమారుడు మల్లారెడ్డి, కొరిటెపాడు, గుంటూరు సిటీ వాస్తవ్యులు, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మేకల నవీన్ కుమార్, S/o.శివాంజనేయులు గారి నుండి ది.07-01 -2023 వ తేదీన విక్రయ బయానా అగ్రిమెంటు క్రింద బిల్ రాంక్రొన్సుగా 81లక్షలకు కొనుగోలుచేసి అడ్వాన్సు కొనుగోలు ప్రతిఫలము క్రింద 65లక్షలు చెల్లించినారు. సదరు విక్రయదారుడైన నవీన్ కుమార్ అగ్రిమెంటు షరతుల ప్రకారము నిల్వ కొనుగోలు ప్రతిఫలము తీసుకొని క్రమమైన విక్రయ దస్తావేజు రిజిష్టర్ చేయమని మాక్లయింటు అనేక పర్యాయములు స్వయముగా గాను, రిజిష్టరు లీగల్ నోటీసు ద్వారాను అడిగినప్పటికీ అతను సహకరించ నందున మాక్లయింటు శ్రీయుత గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో ఓ.యస్.నెం.70/2024గు దావాను సదరు విక్రయ అగ్రిమెంటు షరతులను అమలు పరచ వలసినదిగా కోరుచూ దాఖలుచేసియున్నారు మరియు సదరు దావాలో ఐ.ఏ. నెం.241/2024గు పిటీషన్‌లో సదరు కోర్టువారు షెడ్యూలు విక్రయ ఆస్తిని ఇతరులకు అన్యాక్రాంతము చేయకుండా ఇంజంక్షన్ ఉత్తర్వులు ఇచ్చియుండి సదరు ఉత్తర్వులు అమలులో వుండియున్నవి. కనుక షెడ్యూలు ఆస్తిని గురించి ఎవరైనను ఏవిధమైన అక్రమ లావాదేవీలు సదరు మేకల నవీన్ కుమార్‌తో జరిపినచో అవి చట్టప్రకారము చెల్లనేరవు మరియు మాక్లయింటు హక్కులను బైండుచేయజాలవు. అట్టి చర్యలకు పాల్పడిన వారిపై మాక్లయింటు చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలు తీసుకొనగలరని ఇందు మూలముగా బహిరంగముగా తెలియజేయు చున్నాము.

షెడ్యూలు:గుంటూరు డి॥, తాడికొండ సబ్.డి॥ & రెవిన్యూ(మం), లాం గ్రామం తాలూకు డి.నెం.56-ఎ నందు య.0-70సెంట్లున్నూ, డి.నెం.56-బి నందు య.0-36 1/2సెంట్లున్నూ, డి.నెం.56-సి నందు య.2-02 సెంట్లున్నూ వెరసి పై మూడు నెంబర్ల బాపతు ఏక ఖండంగాయున్న య.3-08 1/2సెంట్ల భూమికి హద్దులు. **తూర్పు:** మేకల కిరణ్ బాబు భూమి, **దక్షిణం:** ఇతరుల భూమిహద్దు, **పడమర:** ఇతరుల భూమి హద్దు, **ఉత్తరం:** సర్కారు డొంక. **తిరిగి తూర్పు:** దేవళ్ళ వెంకటేశ్వర్లు భూమి, **తిరిగి ఉత్తరం:** దేవళ్ళ వెంకటేశ్వర్లు భూమి.

పాలడుగు వెంకటేశ్వర్లు, పాలడుగు మైథిలి, రామిశెట్టి సతీష్‌బాబు, అడ్వకేట్స్
12/2 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9849127932







చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు

రౌడీ షీటర్లకు మండల మెజిస్ట్రేట్ గోపాలకృష్ణ హెచ్చరిక



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న మండల మెజిస్ట్రేట్ గోపాలకృష్ణ

తెనాలి రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రౌడీషీటర్లు వ్యవహరిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని మండల మెజిస్ట్రేట్ (తహసీల్దార్) గోపాలకృష్ణ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పలు స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లను మండల మెజిస్ట్రేట్ గోపాలకృష్ణ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ గతంలో పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉండి నేర ప్రవృత్తిని కొనసాగిస్తూ రౌడీషీటర్లుగా సమాజంలో కుటుంబంలో చెడ్డపేరుతెచ్చుకున్నారన్నారు. ఇకనుంచైనా నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పేరుతెచ్చుకునేలా జీవనం సాగించాలన్నారు. సూచనలు పాటించకుండా అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల ప్రతి కదలికలపై పోలీసుల నిఘా ఉందని గుర్తుచేశారు. పలు స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి కళాకారులకు నివాళి

తెనాలి అర్బన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయంలో ప్రజానాట్య మండలి కళాకారులకు బుధవారం నివాళులర్పించారు. మోహన్‌దాస్, తాతినేని చలపతిరావు, బిగోపాలంలు సమాజాన్ని చైతన్యపరిచేలా పలు కళారూపాలు ప్రదర్శించారని, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు దేవరపల్లి నీలాంబరం అన్నారు. జానపదబాణీలతో ప్రజల హృదయాలను చూరగొన్నారని, కమ్యూనిస్టు పార్టీ నిషేధిత కాలంలో ప్రజానాట్యమండలి కార్యకలాపాలు ధైర్యంగా నిర్వహించారన్నారు. కార్యక్రమంలో బి.వెంకట్, జి.రాజారావు, పెద్దిరాజు, నాగప్రసాద్, శ్రీదేవి పాల్గొన్నారు.

వీఎస్ఆర్ కళాశాలలో దీపావళి బాణసంచా విక్రయాలు



వీఎస్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన దుకాణాలు

తెనాలి అర్బన్, అక్టోబరు 30 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని వీఎస్ ఆర్ అండ్ ఎన్వీ ఆర్ కళాశాలలో దీపావళి బాణ సంచా విక్రయాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా పట్టణానికి కీలక ప్రాంతంలో ఉన్న టీజే కళాశాలలో ఏర్పాటుచేసే దుకాణాలను గత ఏడాది నుంచి ఇక్కడకు మార్చారు. కళాశాల ఆవరణలో 50 దుకాణాలను ఏర్పాటుచేశారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. దరఖాస్తుచేసిన వారితో వివిధ శాఖల ఫీజులు చెల్లించి లైసెన్స్‌లు అందజేశారు. దీపావళి ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దుకాణాల మధ్య తగిన ఖాళీ ఉంచడంతో పాటు ప్రమాదాలు జరిగితే ముందు జాగ్రత్త చర్యగా ఇసుక బక్కెట్లు, అగ్నిమాపకశాఖ సిబ్బంది, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు పర్యవేక్షణలో నియమించారు. కాగా వాతావరణం ఒక్కసారిగా మారడంతో బాణసంచా వ్యాపారుల గుండెల్లో గుబులురేగుతోంది. బుధవారం అక్కడక్కడ వర్షాలు కురిసి వాతావరణం మారిపోయింది.

అనధికార ఫ్లెక్సీలను తొలగించండి

● మున్సిపల్ కమిషనర్ శేషన్న ఆదేశం

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఏర్పాటు చేసిన అనధికార ఫ్లెక్సీలను తొలగించాలని పురపాలక సంఘ కమిషనర్ బండి శేషన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలపైన, రోడ్ల డివైడర్‌లు, రోడ్డు మలుపుల్లో పొలిటికల్ పార్టీలు, వ్యాపార, విద్యా సంస్థలు ఏర్పాటుచేసిన అనధికార ఫ్లెక్సీల వలన ప్రజలకు, ట్రాఫిక్‌కు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయని అన్నారు. వాటిని మూడు రోజులలో స్వచ్ఛందంగా తొలగించాలని, లేకుంటే పురపాలక సంఘం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.



అనురాధరెడ్డిని అభినందిస్తున్న అధ్యాపకులు


స్పీడ్ సైక్లింగ్‌లో అనురాధరెడ్డికి సిల్వర్ మెడల్

తెనాలి అర్బన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ కళాశాల విద్యార్థిని పిట్టు అనురాధరెడ్డి స్పీడ్ సైక్లింగ్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకుంది. ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న బాలిక జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొని తృతీయ స్థానం సాధించింది. ప్రతిభ చూపిన బాలికను బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ మన్నవ మేరిగ్రేస్, ప్రిన్సిపాల్ జంగం సుధీర్, అధ్యాపకులు పద్మాకర్, వెంకట్‌లు అభినందించారు.

పోలీసుల క్యాండిల్ ర్యాలీ

తెనాలి క్రైం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా బుధవారం పట్టణ పోలీసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రూరల్ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ క్యాండిల్ ర్యాలీ పాత గవర్నమెంట్ ఆసుపత్రి మీదుగా గాంధీచౌక్ వరకు సాగింది. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ముష్కరమూకలు, తీవ్రవాదుల దాడులలో ఎందరో పోలీసులు అధికారులు, సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులయ్యారన్నారు. వారి ధైర్య సహసాలు చిరస్మరణీయమని, అమరులైన వారిని స్మరించుకుంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు, పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





వర్సిటీకి ఈఎస్ఐ నోటీసులు

పెదకాకాని, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఈఎస్ఐ నోటీసులు జారీ చేసింది. సిబ్బంది ఈఎస్ఐ నిధులు దారిమళ్లించడంతో వర్సిటీ అకౌంట్ నుంచి మొత్తం రూ.28 లక్షలు తీసుకుంటామని ఈఎస్ఐ అధికారులు జప్తు నోటీసులో పేర్కొన్నారు. ఉద్యోగులకు చెందిన ఈ సొమ్మును ఔటు సోర్సింగ్ సంస్థ వాడుకుంటుందని ఈఎస్ఐ గతంలోనే డిమాండ్ నోటీసు ఇచ్చింది. ఈ నోటీసుపై వర్సిటీ నుంచి స్పందన లేకపోవడంతో జప్తు నోటీసులు జారీ చేసినట్లు ఈఎస్ఐ అధికారులు పేర్కొన్నారు.

అపార్ కార్డుల ఆన్‌లైన్ నమోదును వేగవంతం చేయాలి: ఎంఈవో

పొన్నూరు టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు జారీచేసే అపార్ కార్డులు ప్రక్రియలను పాఠశాలల నిర్వహకులు వేగవంతం చేయాలని ఎంఈవో ఏవీ హెచ్ ప్రసాద్ అన్నారు. బుధవారం ఎంఈవో కార్యాలయంలో పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ కార్డుల నమోదులో సాంకేతిక సమస్యలపై చర్చించారు. నమోదులో ఇబ్బందులు ఉంటే ఎంఈవో కార్యాలయంలో దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి పాఠశాల ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెండో ఎంఈవో కె. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్‌బెర్రీ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

తెనాలి రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని కాపాడుకుంటూ దీపావళి పండుగను జరుపుకుందామని తెనాలి వెస్ట్‌బెర్రీ స్కూల్ విద్యార్థులు వినూత్న ప్రదర్శన చేశారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతం నుంచి చినరావూరు వరకూ ర్యాలీగా వెళుతూ శబ్దకాలుష్యం, వాతావరణంలో విషవాయువులు కలువకుండా ఉండే బాణ సంచాను వినిగిస్తూ పండుగను పర్యావరణహితంగా జరుపుకుందామన్నారు. దీపారాధనకు మట్టి ప్రమిదలు వినియోగించుకుంటూ సంప్రదాయబద్ధంగా పండుగ ఆనందాన్ని ఆస్వాదిద్దామని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ టీవీ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో కో ఆర్డినేటర్ భానుప్రియ, శశికళ, మృత్యుంజయరావు సుమారు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రహదారి మరమ్మతులు

● పలుచోట్ల గోతుల పూడ్చివేత ● లోలెవల్ మార్జిన్‌లలో మెరక
● మరింత వేగవంతం చేయాలని వాహన చోదకుల వినతి

తెనాలి అర్బన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ హయాంలో దారుణంగా దెబ్బతిన్న రహదారులను ప్రస్తుత ప్రభుత్వం గాడిన పెడుతోంది. ఈ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని అన్ని ప్రధాన రహదారులను గుంతలు పూడ్చి రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలని ప్రయాణికులు కోరుతున్నారు. తెనాలి-చందోలు మార్గంలో పెదరావూరు వంతెన దిగువన పెద్ద పెద్ద గుంతలను జేసీబీతో ప్రయాణానికి అనుగుణంగా సరిచేశారు. మండూరువంతెన-పెదపూడి వంతెనల ఇరువైపులా కోతకు గురి కావడంతో పాటు మార్జిన్లు అర అడుగుకు పైగా కుంగిపోయాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇక్కడ నిత్యం కంటకంగా మారింది. కూచిపూడి



పెదరావూరు వంతెన దిగువన గుంతల వద్ద జరుగుతున్న మరమ్మతు పనులు



మండూరు వద్ద మార్జిన్‌లలో వేసిన మెరక

గ్రామం నుంచి వెల్లేమార్గం పెదపూడి వరకు గోతులమయం కావడంతో వాహన చోదకులు చందోలు మార్గాన్ని వినియోగిస్తున్నారు. ఈ మార్గం రెండువైపులా మార్జిన్ లోలెవల్ కావడంతో ఎదురువచ్చే వాహనాలు తప్పుకోలేక తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్జిన్‌లలో డస్ట్, మెటల్ వేసి పటిష్ట పరచడంతో వాహనాల రాకపోకలకు సుగమం అయ్యింది. కాగా పెదపూడి వంతెన దిగువున రహదారి వెంట కాల్వ అంచులో నిర్మించిన గోడ ఒరిగిపోవడంతో తరచూ కుంగిపోతోంది. ఇక్కడ రూ.లక్షలు వెచ్చించినా ఫలితం కానరావడం లేదు. దాని ప్రభావం మరికొంత మేర పడటంతో ఇక్కడ రహదారి ప్రశ్నార్థకంగా మారింది. వేసవిలో పడిపోయిన గోడను పునరుద్ధరించి రహదారి పటిష్టం చేయాలని, కూచిపూడి వరకు గుంతలను సరిచేయాలని, పెదపూడి, అమృతలూరు, కూచిపూడి, పాంచాళవరం, గూడవల్లి రహదారుల గుంతలను కూడా పూడ్చించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పాడి, పంటల్లో లోపిస్తున్న సమతుల్యం

● జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

కొల్లిపర, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పాడి, పంటల్లో సమతుల్యం లోపిస్తున్నదని, పూర్వం పాడి, పంట సమానంగా ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు.



రైతు సదస్సులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

బుధవారం మండల కేంద్రం కొల్లిపర ఆరిమండ వారి కల్యాణ మండపంలో విజ్ఞాన్ వ్యవసాయ, ఉద్యాన శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సును ఆయన వ్యవసాయ శాఖాధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత విజ్ఞాన్ విద్యార్థులు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించడంతో పలువురు రైతులను ఆకట్టుకున్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ ఎంవీ రావు అధ్యక్షత జరిగిన సదస్సులో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు పాడి పరిశ్రమపై శ్రద్ధ చూపకపోవడంతో పశువులు రానురాను అంతరించిపోతున్నాయన్నారు. దీంతో వ్యవసాయ రంగానికి నష్టం జరిగిందన్నారు. గతంలో పశువుల ఎరువును భూమికి అందించడంతో రైతులు నాణ్యమైన ఉత్పత్తులు సాధించేవారన్నారు. రైతులు రసాయనిక ఎరువులను విచ్చలవిడిగా వాడటం వలన భూమి స్థితి పూర్తిగా దెబ్బతిందన్నారు. రైతులు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా ఉండి భూసారాన్ని పెంచటానికి తమవంతు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.ఉషారాణి మాట్లాడుతూ రైతులు నూతన పరిజ్ఞాన్ని అవలంభించడం వలన నాణ్యమైన ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడులు సాధించటానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం అధికారులు డాక్టర్ విజయ రాము, డాక్టర్ తాతినేని రమేష్‌బాబు, డాక్టర్ టి. నరేష్, డాక్టర్ హరీష్, డాక్టర్ అనూష, మండల వ్యవసాయాధికారి వెంకట్రావు, శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఛైర్మన్ నెర్ల కుటుంబరెడ్డి పాల్గొన్నారు.

రిసోర్స్‌పర్సన్ అక్రమాలపై విచారణ

పొన్నూరుటౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని చింతలపూడిలో రిసోర్స్ పర్సన్ అక్రమాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మెప్మా అధికారులు బుధవారం విచారణ ప్రారంభించారు. మండల పరిధిలోని చింతలపూడిలో రిసోర్స్ పర్సన్ కొంతకాలంగా పొదుపు రుణాల విషయంలో అక్రమాలకు పాల్పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామానికి చెందిన సాంబశివ పొదుపు సంఘంలో పది మంది మహిళలు రూ.20 లక్షల రుణాన్ని ఇటీవల పొందారు. ఈ రుణం మంజూరు సమయంలో రూ.20వేలు ముడుపుల రూపంలో రిసోర్స్‌పర్సన్ వసూళ్లు చేసినట్లు పొదుపు మహిళలు ఆరోపిస్తున్నారు. అక్రమ నగదు వసూళ్లపై ప్రశ్నిస్తున్న పొదుపు మహిళలను యానిమేటర్ (రిసోర్స్ పర్సన్) రుణాలు మంజూరు విషయంలో బెదిరింపులకు పాల్పడుతున్నట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే



విచారణ నిర్వహిస్తున్న మెప్మా అధికారులు

వడ్డీ రాయితీలు నిలిపివేస్తారంటూ బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ఆరోపణలపై సీఎంఎం హనుమాన్ నాయక్ ఆదేశాల మేరకు మెప్మా అధికారులు గ్రామంలోకి వెళ్లి గ్రూపు సభ్యులను విచారించారు. విచారణలో వెలుగు చూసిన వాస్తవాలను నివేదిక రూపంలో అధికారులకు అందించనున్నారు.



డీవీసీ హాస్పిటల్‌లో జరిగిన దీపావళి సంబరాల్లో పాల్గొన్న చైర్మన్ నరేంద్రకుమార్ తదితరులు

డీవీసీ హాస్పిటల్‌తో పేదల జీవితాల్లో వెలుగులు: ధూళిపాళ్ళ

పొన్నూరు టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): డీవీసీ హాస్పిటల్ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని హాస్పిటల్ చైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. వడ్లమూడిలోని డీవీసీ హాస్పటల్‌లో బుధవారం ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ గుడారు జగదీష్ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు నిర్వహించారు. చికిత్స పొందుతున్న చిన్నారులతో బాణసంచా కాల్చించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోత్స్మియి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

● జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీవీ ప్రసాద్ అన్నారు. పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం హౌసింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని పురపాలక సంఘ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వచ్చే నెలాఖరులోపు పూర్తిచేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, హౌసింగ్ ఈఈ భాస్కరరావు, మున్సిపల్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాద్, కమిషనర్ శేషన్న

జీవన ఎరువులను వినియోగించాలి: ఏడీఏ

పొన్నూరు టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జీవన ఎరువుల వినియోగం ద్వారా పంటకు మేలు జరుగుతుందని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ ఐ సునీత అన్నారు. మండల పరిధిలోని పచ్చల తాడిపర్రులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పొలాలను పరిశీలించిన అనంతరం గ్రామసభలో అధికారులు మాట్లాడుతూ నత్రజని, భాస్వరం, పొటాషియం అందించే జీవన ఎరువులను సేంద్రియ ఎరువులతో కలిపి వాడుకోవాలని సూచించారు. దీనివల్ల రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులకు పంటల బీమా పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ఏడీఏ వీ రామకోటేశ్వరి, వెటర్నరీ డాక్టర్ షేక్ యాస్మిన్, ఏవో డేగల వెంకట రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేశంపై ఉన్న ప్రేమ భారత సైన్యం బలం: మేజర్ డాక్టర్ అమర్‌దీప్

పెదకాకాని, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దేశంపై ఉన్న ప్రేమ భారత సైన్యానికి బలం అని, ప్రతి సైనికుడు నిజమైన దేశభక్తుడని గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మెడికల్ ఆఫీసర్ మేజర్ డాక్టర్ అమర్‌దీప్ బుధవారం అన్నారు. సాయుధ దళాలలో చేరేందుకు ప్రేరణ కలిగించేలా వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమానికి మేజర్ అమర్‌దీప్ ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ అమర్ దీప్ మాట్లాడుతూ నవంబర్ 10 నుంచి 15వ తారీఖు వరకూ కడప జిల్లాలో అగ్నివీర్ ఆర్మీ రిక్రూటిమెంట్ ర్యాలీ జరగనున్నట్లు తెలిపారు. సాంకేతిక విద్యార్థులు అగ్నివీర్ టెక్నికల్ నియామకాలను అందుకోవచ్చని, ఇంజనీర్లు ఆఫీసర్ క్యాడర్ నియామకాలకు టెక్నికల్, నాన్ టెక్నికల్ విభాగాలకు అరు లని వివరించారు. అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకు సంబంధించిన ప్రచార ప్రతులను ఎన్‌సీసీ విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ సయ్యద్ బీబన్ భాషా, ఎశ్రీవాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సత్కారం

పొన్నూరుటౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పురపాలక సంఘం వీధి వ్యాపారులకు చేయూతనందించటంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండటం హర్షణీయమని నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్ ఖాన్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబును టీడీపీ నాయకులు కలిసి సత్కరించారు. పీఎం సహాయనిధి పేరిట పొన్నూరు పురపాలక సంఘంలో 1775మంది వీధి వ్యాపారులకు రూ. 2.20 కోట్లు ఆర్థిక సాయం అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న కమిషనర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి విజయ్, శ్రీను, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత

తెనాలి రూరల్, అక్టోబరు 30,(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు సమకూర్చి అందించడం అభినందనీయమని ఈవోపీఆర్డీ వైవీడీ ప్రసాద్ అన్నారు. మండలంలోని కొలకలూరులో అదేగ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఆర్టీఐ సెల్ జిల్లా కన్వీనర్ కాలిశెట్టి రమేష్ బాబు సతీమణి దివంగత నశీమా వర్ధంతిని పురస్కరించుకుని కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఈవోపీఆర్డీ వైవీడీప్రసాద్ పాల్గొని ఆయన చేతులమీదుగా కార్మికులకు నూతన వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.ప్రసాద్, కాలిశెట్టి హరీష్‌నాయుడు, బండి చంద్రమోహన్, రాంబాబు, నవనీతంసాయి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్సులకు దళారుల ప్రమేయం ఉండదు

● ఆర్టీవో శ్రీహరి



తెనాలి క్రైం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ లైసెన్సులు పొందేందుకు దళారులు, మధ్యవర్తుల ప్రమేయం ఉండదని ఆర్టీవో శ్రీహరి స్పష్టం చేశారు. పలు విషయాలపై ఆంధ్రజ్యోతికి తెలిపిన వివరాలు.

ప్రశ్న: డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు ఏమిచేయాలి?

జవాబు: డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 2002 నుంచి ఈ విధానం అమలులో ఉంది. డ్రైవింగ్ టెస్టులు పాస్ అయిన తరువాత లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది.



ప్ర: వాహనాలు నడిపే మైనర్లపై ఎలాంటి చర్యలు ఉంటాయి?

జ: మైనర్లు వాహనాలు నడపటం నేరం. వారికి రూ.10వేలు వరకు జరిమానా విధిస్తాం. కోర్టులో 3 నెలలు జైలుశిక్ష, రూ.25వేల అపరాధ రుసుం విధించే అవకాశం ఉంది. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్ర: సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ: సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలులో అమ్మకందారు పేరున వాహనం ఉన్నదీ లేనిది నిర్ధారించుకోవాలి. ఆర్టీవో కార్యాలయంలో సంప్రదించినా వాహన వివరాలు అందిస్తాము. తక్కువ ధరకు వస్తుందని సరైన పత్రాలు లేని వాహనాలను అపరిచితుల నుంచి కొనుగోలు చేయవద్దు.

ప్ర: వాహనాల నెంబర్ల ప్లేట్ల మీద అభిమాన నాయకుని ఫొటో, స్లోగన్స్ ముద్రిస్తున్నారు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: ఇలా పట్టుబడిన వాహనదారులకు రూ.2వేల వరకు అపరాధ రుసుం విధించడం జరుగుతుంది.

ప్ర: వ్యక్తిగత వాహనాలకు ఎలాంటి పత్రాలు దగ్గర ఉండాలి?

జ: కారు, ద్విచక్ర వాహనదారులు లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ దగ్గర ఉంచుకోవాలి. లైసెన్స్ లేకపోతే రూ.5వేలు, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ లేకపోతే రూ.2వేలు, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే రూ.1500-3000 వరకు అపరాధ రుసుం విధిస్తాం.

ప్ర: ఏడాది కాలంలో ఎన్ని వాహన కేసులు నమోదు చేశారు?

జ: ఏడాది కాలంలో 3032 కేసులు నమోదు చేసి రూ.2.88 కోట్ల అపరాధ రుసుం విధించాం. సగటున నెలకు 250కేసులు నమోదు చేశాం.

ప్ర: మీ పరిధిలో సగటున నెలలో ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి?

జ: నెల రోజుల్లో సుమారు 90ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత సంవత్సరం 328 మరణాలు సంభవించాయి. ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి అక్కడ రోడ్డు ఎలైన్‌మెంట్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం.

పారుశుధ్య పనులలో అలసత్వం వద్దు: కమిషనర్

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజల కోసం ఏర్పాటుచేసిన పబ్లిక్ టాయిలెట్స్ పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దని పురపాలక సంఘ కమిషనర్ బండి శేషన్న అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని పబ్లిక్ టాయిలెట్స్‌ను బుధవారం మున్సిపల్ కమిషనర్ శేషన్న అధికారులతో కలసి పరిశీలించారు. ఆయన మరుగుదొడ్ల నిర్వాహకులకు పారిశుధ్యంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఏర్పాటుచేసిన మరుగుదొడ్ల నిర్వాహకులు సక్రమంగా నిర్వహించాలని, మరలా ఏమైనా ఫిర్యాదులు వస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైద్యాధికారి డాక్టర్ హెలెన్ నిర్మల, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించండి

● అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు



అధికారులతో మాట్లాడుతున్న అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సచివాలయ పరిధిలోని వార్డు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు సూచించారు. పట్టణంలోని 1, 2, 35, 37, 39, 40వ సచివాలయాలను బుధవారం అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు తనిఖీచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావలని సచివాలయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవంబరు 9 నుంచి జగ్జీవన్‌రామ్ బయోపిక్ షూటింగ్

తెనాలి అర్బన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): నవంబరు 9 నుంచి జగజ్జీవన్ రామ్ బయోపిక్ షూటింగ్ నిర్వహిస్తామని సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, ఈ బయోపిక్‌లో ఆరుగురు ఎమ్మెల్యేలు వివిధ పాత్రలను పోషించనున్నారని చెప్పారు. భగత్‌సింగ్ పాత్రలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, చంద్రశేఖర్ ఆజాద్ పాత్రలో పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, గవర్నర్ జనరల్‌గా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, దస్తగిరి, జయసూర్యలు కూడా వివిధ పాత్రలు పోషిస్తారని చెప్పారు. 2025లో బయోపిక్‌ను వివిధ భాషల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు.

కృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటుకు అనుమతులివ్వండి

● మంత్రి మనోహర్‌కు కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్ వినతి

తెనాలి రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): తెనాలి ట్యాంక్ బండ్‌పై సూపర్‌స్టార్ కృష్ణ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కేటాయించి అనుమతులు మంజూరు చేయాలని సూపర్‌స్టార్ కృష్ణ, ప్రిన్స్ మహేష్‌బాబు ఫ్యాన్స్ మంత్రి మనోహర్‌ను కోరారు. బుధవారం పట్టణంలోని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఈదర వెంకటపూర్ణచంద్, కె.యశ్వంత్‌కుమార్, షేక్ షబ్బీర్, అఖిల్, పావుల్ సయ్యద్, సాయి, వెంకటేష్, కుర్రా రాకేష్, షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం

తెనాలి రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచర్లపాలెంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరుగుతోంది. గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలుపుతూ సభ్యులుగా చేరుస్తున్నారు. బుధవారంతో గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. కొత్త సత్యబాబు, యర్రగుంట్ల దేవసహాయం, రాళ్లపల్లి రాజారామోహనరావు, కొత్త లక్షీతులసి, గాలి శారద, కొర్రపాటి కృష్ణ, కొత్త సత్యబాబు, రాళ్లపల్లి రాజారామోహసరావు, కొలెవరపు నిర్మలకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, తెనాలి టౌన్ కాపురస్తుడు **కోట శ్రీరాములు గుప్తా** గారి దత్తు కుమారుడు **కోట బదరీనాథ్ గుప్త** గారి వలన సంజాయిషీ పొంది ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

తెనాలి సుల్తానాబాద్ కాపురస్తులయిన **ఫకీర్ సాహెబ్** గారి కుమారుడు **మున్నాసాహెబ్** గారి ఆయన జీవిత కాలంలో **ముప్పవరపు సాంబశివరావు** గారి వద్ద అంగలకుదురు గ్రామ డి.నెం.58/5 నందు **య.0.28** సెంట్ల మాగాణి భూమిని విక్రయ దస్తావేజు నెంబరు **542/1980** ద్వారా, మరియు **య.0.14** సెంట్ల మాగాణి భూమిని కాజా సుబ్బమ్మ గారి వద్ద నుండి విక్రయ దస్తావేజు నెంబరు **1233/1981** ద్వారా క్రయం పొంది, వెరశి **య.0.42** సెంట్లు భూమి ఏకఖండముగా యున్న భూమిని క్రయం పొంది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ, ది.**23-07-2010**వ తేదీన ఇంటిస్టేట్‌గా మరణించినాడు. వారి మరణానంతరం వారి ముఖ్య వారసులయినటు వంటి ఆయన భార్య **షేక్ ఖాజాబి**, కుమారులు **షేక్ ఫకీర్, షేక్ ఖాజారసూల్** మరియు కుమార్తె **షేక్ హాఫీజా** గార్లకు వారసత్వ రూపేణా సంక్రమించి, వారు జాయింటుగా సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్న ఆస్తి అయి వున్నది. సదరు ఆస్తిని నా క్లయింటు **జూలై నెల 2024**న విక్రయ ఖరారు పడి, విక్రయ దస్తావేజు వ్రాయించుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. సదరు పై తెల్పిన ఆస్తిని గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని, క్లెయిమ్స్ గాని కోర్టు జప్తులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన చూసిన 3 రోజుల లోపు నాకు గాని, నా క్లయింటుకు గాని లిఖితపూర్వకముగా వారి యొక్క అభ్యంతరములు తెలియజేయవలెను. గడువు లోపల ఎటువంటి అభ్యంతరములు రాని యెడల, పై తెల్పిన ఆస్తిని నిష్కళ్ళ ఆస్తిగా పరిగణించి నా క్లయింటు రెగ్యులర్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌ను రిజిస్టరు చేయించుకొనగలడు. గడువు దాటిన పిదప వచ్చిన ఆక్షేపణలు పరిగణించబడవు.

ఇట్లు : తాడిబోయిన బుచ్చిరాజు, అడ్వకేట్, నాజరుపేట, తెనాలి. సెల్ : 9848124864